# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 5 ఏప్రిల్ 2025 | పేజీలు 8


## తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా సీతాదయాకర్ రెడ్డి నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- చైర్‌పర్సన్‌తో పాటు ఆరుగురు సభ్యుల నియామకం
- సభ్యులలో గోగుల సరిత, వచన్ కుమార్ తదితరులు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా సీతా దయాకర్ రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్‌పర్సన్‌తో పాటు ఆరుగురు సభ్యులను ప్రభుత్వం నియమించింది. కంచర్ల వందన గౌడ్, బి. అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యులుగా ఉంటారు.



కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహాశీల్దార్‌కి, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

# పలుకుబడి ఉన్నోళ్లకు... ప్రభుత్వ భూములు ధారాదత్తం

### కేవిఎస్ కన్వెన్షన్, తత్వ స్కూల్‌పై వెంటనే చర్యలు తీసుకోండి

- గాజులరామారంలో పట్టాభూమి పత్రాలతో.. ప్రభుత్వ భూములకి రిజిస్ట్రేషన్‌లు..
- సర్వే నెం.14, 128 ప్రైవేటు భూమితో.. సర్వే నెం.11, 12, 13, 127 సర్కార్ స్థలం కబ్జా..
- సర్వే నెంబర్ 12 ప్రభుత్వ భూమిలో కొత్తగా ప్రీకాస్ట్ సిమెంట్ పలకలతో అక్రమ నిర్మాణం..
- డిప్యూటీ తహాశీల్దార్, ఆర్ఐ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలకు కాలయాపన..
- రాజీవ్ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణ లో బిజీగా ఉన్నామని సమాధానం..
- ప్రభుత్వ భూముల పరిరక్షణను గాలికి వదిలేసిన రెవెన్యూ అధికారులు..

గాజులరామారం లోని ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలకు గురవుతున్నాయని, హైడ్రా పర్యటనతో స్పష్టమవుతుంది.. సర్వే నెంబర్ 11, 12, 13, 127 ప్రభుత్వ భూముల్లో "కేవిఎస్ కన్వెన్షన్" ఫంక్షన్ హాల్..! తత్వ గ్లోబల్ స్కూల్ నిర్మాణాలు ప్రభుత్వ భూమిలో నిర్మించి ఆదాయం పొందుతున్నారనే ఫిర్యాదులతో, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సర్కార్ భూముల కబ్జాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. ఈ వ్యవహారంపై ఆకుల సతీష్ టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహాశీల్దార్‌కి ఫిర్యాదు చేశారు.. మరోవైపు సర్వే నెంబర్ 12 లో కబ్జాదారులు బరితెగించి, కొత్తగా మరో అక్రమ నిర్మాణం చేపట్టడం గమనార్హం.. సదరు అక్రమ నిర్మాణం వద్ద, సుమారు రెండేళ్ళ క్రితం మల్కాజిగిరి ఆర్డీవో సమక్షంలో సర్వే నిర్వహించి, ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన చోటనే ఇప్పుడు కొత్తగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 4:



ప్రభుత్వ భూమిలో కేవిఎస్ కన్వెన్షన్ సెంటర్ ఫంక్షన్ హాల్..



గాజులరామారం ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు.. తత్వ స్కూల్..

-2లో

- కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహాశీల్దార్‌కి అకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..
- అనంతరం కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌కి ఫిర్యాదు చేసిన సతీష్..
- సర్వే నెంబర్ 12 ప్రభుత్వ భూమిలో ప్రీకాస్ట్ సిమెంట్ పలకలతో కొత్తగా ప్రహరీగోడ..

## జీవన ప్రమాణాలు పెంచే విధంగా మన విద్యా విధానం ఉండాలి

- ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశం
- క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలన్న సీఎం
- జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచన



-3లో

## ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

- నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ప్రభుత్వం వెళుతోందని విమర్శ
- రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్లతో తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని వ్యాఖ్య
- ఏపీ తీరుతో సాగునీరు, తాగునీటికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన



హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవ హరిస్తోందని ఆయన విమర్శించారు.రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని

-3లో

# పలుకుబడి ఉన్నోళ్లకు.. ప్రభుత్వ భూములు ధారాదత్తం..



గాజులరామారం సర్వే నెంబర్ 13లో అక్రమ నిర్మాణం..


సర్వే నెంబర్ 12 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం..



అక్రమ నిర్మాణం గేటుపై కబ్జాదారుల బోర్డు..

## సర్వే నెం.12లో ప్రభుత్వ బోర్డు తొగించి ప్రహరీగోడ..

ఎవడిగోల వాడిది అంటే ఇదే కాబోలు..! ఓవైపు గాజులరామారం ప్రభుత్వ భూములపై హైడ్రా పర్యటనతో, కబ్జాదారులు బెంబేలెత్తి పోతుంటే..! మరోవైపు సర్వే నెం.12లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి కబ్జాకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోంది.. రెవెన్యూ అధికారులు రాజీవ్ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణలో బిజీ బిజగా ఉండటం.. కబ్జాదారులకి వరంగా మారింది.. "ఓ రిటైర్డ్ జడ్జి" పేరిట ఫ్లెక్సీ బోర్డుపెట్టి, దర్జాగా ప్రీకాస్ట్ సిమెంట్ పలకలతో బరితెగించి కాంపౌండ్ గోడను నిర్మించడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. ఈ కబ్జా వ్యవహారంపై స్థానిక రెవెన్యూ అధికారులకు తెలిసే జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి..

- మొదటి పేజి తరువాయి

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం ప్రభుత్వ భూముల కబ్జాలపై.. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు హైడ్రా కమిషనర్ పర్యటించి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.. సంబంధిత కబ్జాలపై సర్వే నిర్వహించి, తత్వగ్లోబల్ స్కూల్, కేవిఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌పై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. శుక్రవారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్‌కు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు అందజేశారు.. గాజులరామారం సర్వే నెంబర్ 11, 12, 13, 127 ప్రభుత్వ భూమిని, ఆక్రమించుకొని ప్రవేట్ సర్వే నెంబర్‌లు 14, 128 లు చూపిస్తూ ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సతీష్ ఆరోపించారు.. ప్రభుత్వ భూమిలో కేవిఎస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, తత్వ స్కూల్‌తో పాటు మరికొన్ని భవన నిర్మాణాలు ఉన్నాయని ఆరోపించారు..

## 2022 ఆగష్టులో ఆర్డీవో సమక్షంలో సర్వే నిర్వహించి బోర్డు..

లాల్‌సాబ్ గూడా వెళ్ళే దారిలోని గాజులరామారం సర్వే నెంబర్ 12 ప్రభుత్వ భూమిలో బోర్డు తొలగించి, కబ్జాదారులు ప్రైవేటు బోర్డును పెట్టారు..! సంబంధిత కబ్జాలపై "పెన్ పవర్" దినపత్రికలో 2022 ఆగష్టు 11న వచ్చిన శీర్షికతో, స్పందించిన తెలంగాణ చీఫ్ సెక్రటరీ, ఆదేశాలతో ఆగష్టు 24న అప్పటి మల్కాజిగిరి ఆర్డీవో మల్లయ్య ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.. సర్వేయర్ సూచన మేరకు ఆర్డీవో సమక్షంలోనే ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.. అయితే 2022లో ప్రభుత్వ బోర్డు పెట్టిన చోటనే, రెండు రోజుల క్రితం ప్రీకాస్ట్ సిమెంట్ పలకలతో కాంపౌండ్ వాల్ నిర్మించారు.. గేటుపై "శ్రీదేవి- రిటైర్డ్ జడ్జి" అన్న పేరుతో ఫ్లెక్సీ పెట్టారు.. స్థానికుల సమాచారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ లకు విషయం తెలియజేయగా.. తాము రాజీవ్ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణలో బిజీగా ఉన్నామని, చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్ తెలిపారు.

## కబ్జాదారులపై చర్యలు చేపట్టండి..

సంబంధిత రెవెన్యూ అధికారులతో, అక్రమార్కులు కుమ్మక్కై ప్రభుత్వ భూములు ఆక్రమించి..! పట్టా భూమి సర్వే నెంబర్‌తో ప్రభుత్వ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసుకుని..! వక్రమార్గంలో పొందిన నిర్మాణ అనుమతులతో, అక్రమ నిర్మాణాలు చేపట్టి..! దర్జాగా అనుభవిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.. ఆ నాలుగు సర్వే నెంబర్‌లు 11, 12, 13, 127 ప్రభుత్వ భూములపై పారదర్శకతతో సర్వే నిర్వహించాని, ఆక్రమణ దారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.. నిర్మాణాలు కూల్చివేసి, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..


సర్వే నెంబర్ 12 ప్రభుత్వ భూమిలో హరితహారం మొక్కలు నాటుతున్న అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి. ఎమ్మెల్యే వివేకానంద..


2022 ఆగష్టు 24న మల్కాజిగిరి ఆర్డీవో ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్న.. ఫైల్‌ఫోటో..



ఈ ప్రభుత్వ బోర్డును తొలగించి. ప్రస్తుతం ప్రహరీగోడ నిర్మాణం ఇక్కడే.. ఫైల్‌ఫోటో..

# మార్కెట్లోకి ఫేక్ యూపీఐ యాప్స్.. ఒరిజినల్స్‌కి మించి.. ఇలా జాగ్రత్తపడండి..!

**హైదరాబాద్ పెన్ పవర్:** మార్కెట్లో మోసగాళ్లు ఇందుగలను అందులేను అని తేడాలేకుండా అన్నింటికీ నకిలీలను సృష్టిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో కొత్తగా నకిలీ యూపీఐ యాప్స్ కూడా ప్రత్యక్షం కావటంపై సైబర్ నిపుణులు ప్రజలు, వ్యాపారులను అలర్ట్ చేస్తున్నారు. మోసగాళ్లు వీటిని చెల్లింపులకు ఉపయోగిస్తున్నారు. ఇవి నిజమైన గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యాప్స్ మాదిరిగానే చూడటానికి కనిపిస్తుంటాయి. ప్రధానంగా మోసగాళ్లు వీటిని చిన్న వ్యాపారులు, షాపు యజమానులు, ట్రేడర్లను టార్గెట్ చేస్తూ విరివిగా ఉపయోగిస్తున్నారు. కొత్తగా తయారుచేస్తున్న ఫేక్ యూపీఐ యాప్స్ రిటైల్ షాపు యజమానులను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇది నిజంగా పేమెంట్ జరిగినప్పుడు స్పీకర్ బాక్స్ చేసే సౌండ్లను కూడా సృష్టించటం కొసమెరుపు. వాటిలో తప్పుడు ట్రాన్సాక్షన్ వివరాలు చూపిస్తూ నిజంగానే చెల్లింపు జరిగినట్లు కనిపిస్తుంటుంది. వీటిని చూపించినప్పుడు చాలా మంది వ్యాపారులు జరిగిన మోసం గురించి తెలియక తమ ఖాతాలోకి నిజంగానే డబ్బులు వచ్చాయని భావిస్తున్నారు.





**ఫేక్ యూపీఐ యాప్స్ నుంచి జాగ్రత్తగా ఉండటం ఎలా..?**

1. ఎవరు పేమెంట్ చేసినా వెంటనే మీ బ్యాంక్ ఖాతా వివరాల్లోకి వెళ్లి డబ్బులు నిజంగానే జమ అయ్యాయో లేదో చెక్ చేసుకుని నిర్ధారించుకోండి.
2. కేవలం షాపులోని సౌండ్ బాక్స్ నోటిఫికేషన్ మీద మాత్రమే ఆధారపకుండా, వెంటనే యాప్ లో చెక్ చేసుకోండి.
3. యూపీఐ చెల్లింపు యాప్స్ ఎల్లప్పుడూ గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి మాత్రమే డౌన్ లోడ్ చేసుకోండి.
4. వినియోగదారులు మీకు కొత్త యాప్స్ నుంచి చెల్లింపులను చేస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండి, నిజంగానే డబ్బు మీ ఖాతాలోకి జమ అయ్యిందా లేదా అనే అంశాన్ని పరిశీలించుకోండి.
5. ఏదైనా తప్పుడు ట్రాన్సాక్షన్లు లేదా మోసాలను గమనిస్తే వాటి వివరాలను సైబర్ క్రైమ్ నంబర్ 1930కి కాల్ చేసి రిపోర్ట్ చేయండి.

మోసగాళ్లు రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీని ప్రజలను సులువుగా మోసం చేసేందుకు వినియోగిస్తున్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ ఛాన్స్ తీసుకోకుండా అప్రమత్తంగా ఉండండి. తెలిసినవారే కథా అని ట్రాన్సాక్షన్స్ జరిపినప్పుడు వాటిని వెరిఫై చేసుకుంటూ అలర్ట్ గా ఉండటం మోసపూరిత యూపీఐ చెల్లింపుల స్కామర్ల చేతిలో చిక్కకుండా ఉంటారు. కొన్ని సార్లు సర్వర్ ఇష్యూ వల్ల డబ్బు ఆగి ఉండొచ్చు అని వారు చెప్పినప్పటికీ మాటలు నమ్మకపోవటం ఉత్తమం. లేదా మీరు వారి ఉచ్చులో చిక్కుకునే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోండి.

# మా అక్క తిట్టింది నిజమే.. మా వెర్షన్ కూడా వినండి : రమ్య కంచర్ల




**హైదరాబాద్ పెన్ పవర్:** అలేఖ్య చిట్టి పికిల్స్ వ్యవహారం ముదురుతోంది. కష్టపడి పచ్చళ్ళ వ్యాపారం చేస్తూ రాణిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్ళ పచ్చళ్ళ దుకాణం ఒక్క ఆడియో మెసేజ్ దెబ్బకి బంద్ అయ్యింది. అయితే ఈ అలేఖ్య చిట్టి పికిల్స్ మెసేజ్ వ్యవహారంపై సోషల్ మీడియాలో నెగిటివ్ గా ట్రోల్ అవ్వడంతో పాటూ ఎక్కువ మంది రిపోర్ట్ కొట్టడంతో వాట్సాప్, వెబ్ సైట్ లో కూడా ఆర్డర్స్ తీసుకోవడం లేదు. ఈ విషయంపై ముగ్గురు అక్కాచెల్లెళ్ళలో ఒకరైన రమ్య మాట్లాడుతూ ఓ వీడియోని రిలీజ్ చేసింది. ఈ వీడియోలో అభ్యంతరకర పదజాలం ఉపయోగిస్తూ తన అక్క తిట్టింది వాస్తవమేనని తెలిపింది. అయితే తమకి రోజూ వేల కొద్దీ మెసేజులు వస్తుంటాయని ఇందులో కొందరు పికిల్స్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని చెప్పడంతోపాటూ టైమ్ పాస్ కి మెసేజులు పెడుతుంటారని చెప్పుకొచ్చింది. ఇంకొందరైతే ఏకంగా అసభ్యకరంగా తిడుతుంటారని ఈ క్రమంలోనే ఒకరికి పెట్టాల్సిన మెసేజ్ మరికొరికి షేర్ చేశామని ఇందుకుగానూ ఇప్పటికే సంబంధిత వ్యక్తికి క్షమాపణలు కూడా చెప్పామని క్లారిటీ ఇచ్చింది. కానీ కొందరు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తమ పచ్చళ్ళ బిజినెస్ పై నెగిటివిటీ స్ప్రెడ్ చేస్తున్నారని ఇది సరికాదని వాపోయింది. అలాగే తాము తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పినా ఇప్పటికీ తమపై ట్రోలింగ్ ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం ఇలా ఉండగా ఇటీవలే అలేఖ్య చిట్టి పికిల్స్ కి చెందిన మరో ఆడియో బయటికొచ్చింది. ఇందులో కూడా ఓ మహిళతో మాట్లాడుతూ ముష్టి పచ్చళ్ళు కొనలేనిదానివి నాలుగు ఇళ్లల్లో పాచి పని చేసుకుని బ్రతకొచ్చు కదా అంటూ బూతులు తిట్టిన వాయిస్ వినిపిస్తోంది. దీంతో ఈ ఆడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఇప్పటివరకూ అలేఖ్య సిస్టర్స్ మీడియా ముందుకొచ్చి మాట్లాడుతున్నారుకానీ అసలు ఆడియోలో మాట్లాడిన అలేఖ్య మాత్రం సైలెంట్ గా ఉంటోంది. అప్పటి వరకూ బాగా సాగిన పచ్చళ్ళ బిజినెస్ ఒక్క ఆడియో దెబ్బకి బంద్ అయింది. మరి అలేఖ్య చిట్టి పికిల్స్ దుకాణం మళ్ళీ ఓపెన్ అవుతుందో లేదో చూడాలి.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావు... కిషన్ రెడ్డిపై రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం

- మీ పార్లమెంటు నియోజకవర్గానికే పోస్టులు ఇస్తారా అని ప్రశ్న
- హైదరాబాద్‌లో ఇంకా అభ్యర్థులే లేరా అని నిలదీత
- గులాంగిరి చేసే వారికి పోస్టులు, టిక్కెట్లు ఇవ్వడమేమిటని నిలదీత

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై బీజేపీ నేత, గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పార్లమెంటు నియోజకవర్గానికే పదవులు ఇస్తారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఇంకా బీజేపీ అభ్యర్థులే లేరా అని నిలదీశారు. పార్టీ అధిష్ఠానానికి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. మీకు గులాంగిరి చేసేవారికే పదవులు, టిక్కెట్లు ఇవ్వడమేమిటని నిలదీశారు. మిగతా నేతలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును అధిష్ఠానం ప్రకటించింది. మే 1వ తేదీతో ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు పదవీకాలం ముగియనుంది. దీంతో ఈ స్థానానికి ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

## జీవన ప్రమాణాలు పెంచే విధంగా మన విద్యా విధానం ఉండాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఒక పాలసీని రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యా కమిషన్, విద్యాశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలని ఆయన అన్నారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతో పాటు, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంచేలా ఈ పాలసీ ఉండాలని అన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకాడబోదని ఆయన స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం

సన్నబియ్యం పంపిణీ ఒక చరిత్రాత్మక నిర్ణయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఈ పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని ఆయన సూచించారు. శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లబ్ధిదారుడి నివాసంలో భోజనం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సన్నబియ్యం పంపిణీలో అవకతవకలకు ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ఆయన అధికారులను ఆదేశించారు.

# బీపీ సైలెంట్ కిల్లర్.. లైట్ తీసుకుంటే అంతే సంగతి.. బెంగళూరు సీఈఓ చెప్పేది వినండి




**హైదరాబాద్ పెన్ పవర్:**అతనో కంపెనీకి సీఈఓ.. శనివారం వీకెండ్ కావడంతో ఇంట్లో రిలాక్స్ అవుతున్నాడు.. ఉన్నట్టుండి ముక్కులో రక్తం కారడం మొదలైంది.. ఎంత ప్రయత్నించినా బ్లీడింగ్ తగ్గకపోవడంతో హాస్పిటల్ కి వెళ్ళాడు. ఎమర్జెన్సీ వార్డుకు తరలించి చికిత్స అందించటంతో బ్లీడింగ్ ఆగిపోయింది. కానీ.. అతని బీపీ చెక్ చేసిన డాక్టర్లకు కళ్ళు బైర్లు కమ్మాయి. ఎలాంటి బీపీ లక్షణాలు లేకుండానే అతని బీపీ 230 పైగా నమోదయ్యింది. దీంతో హుటాహుటిన అతన్ని ఐసీయూకి తరలించారు డాక్టర్లు. ప్రమాదకర స్థాయిలో బీపీ ఉండడంతో రెండురోజుల పాటు అబ్జర్వేషన్ లో ఉంచారు డాక్టర్లు. బెంగళూరుకు చెందిన డేజ్ ఇన్ఫో మీడియా అండ్ రీసర్చ్ కంపెనీ సీఈఓ అమిత్ మిశ్రా ట్రాజెడీ ఇది.. ఎలాంటి లక్షణాలు లేకుండా ఈ రేంజ్ లో బీపీ పెరగడానికి కారణం ఏంటో డాక్టర్లకు సైతం అంతు చిక్కలేదు. దీంతో ఈసీజీ, కొలెస్ట్రాల్, ఆంజియోగ్రఫీ, వంటి కీలక టెస్టులు చేశారు. అన్ని టెస్టుల్లో నార్మల్ అనే వచ్చింది. అమిత్ మిశ్రాకు బీపీ 230 వరకు పెరగడానికి కారణం ఏంటో డాక్టర్లకు కూడా అంతుచిక్కలేదు. రెండురోజులు ఐసీయూలో చికిత్స తర్వాత బీపీ సాధారణం కంటే పడిపోవడంతో తనకు నడవడం కూడా కష్టమవడంతో ఇంకా టెన్షన్ పడ్డాడు అమిత్ మిశ్రా. ఈమేరకు లింక్డ్ ఇన్ లో ఓ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం అమిత్ మిశ్రా పోస్ట్ నెట్టింట వైరల్ అయ్యింది. బీపీ సైలెంట్ కిల్లర్ లాగా మనిషిని చంపేస్తుందని.. వర్క్ లైఫ్ బ్యాలన్స్ లేకుండా పనిచేస్తే.. హాస్పిటల్ బెడ్ ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రాణం కంటే పని ముఖ్యం కాదని.. హెల్త్ ని జాగ్రత్తగా ఉంచుకోండి అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు అమిత్ మిశ్రా.

**ఆరోగ్యం కంటే ఏదీ ఎక్కువ కాదు:**
ప్రాణం కంటే ఏదీ ఎక్కువ కాదని.. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అమిత్ సూచించారు.

శరీరం అన్నిసార్లు వార్నింగ్ ఇవ్వదు:
హై బీపీ, స్ట్రెస్ వంటివి సైలెంట్ కిల్లర్స్ అని.. వీటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేయించుకోవాలని అన్నారు అమిత్.

**హెల్త్ కేర్ ఆప్షన్ కాదు.. అత్యవసరం:**
సైన్స్ కి కూడా అందని మిస్టరీలు చాలా ఉన్నాయనడానికి ఉన్నాయనడానికి తన బీపీ లెవెల్స్ పెరగడం నిదర్శనమని... 15కి పైగా టెస్టులు చేసినా బీపీ పెరగడానికి కారణం ఏంటో అంతుచిక్కలేదని అన్నారు అమిత్.

**తనకు లైఫ్ సెకండ్ ఛాన్స్ ఇచ్చిందని రియలైజ్ అయ్యానని... హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చాక ప్రయారిటీ లిస్ట్ రెడీ చేసుకున్నానని అన్నారు అమిత్.పరిస్థితి చేజారక ముందే జాగ్రత్తపడాలని.. ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్స్ చేఇందుకోవాలని సూచించారు అమిత్.**

అమిత్ మిశ్రా లింక్డ్ ఇన్ పోస్ట్ కింద వర్క్ లైఫ్ బ్యాలన్స్ పై పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు నెటిజన్స్. ప్రస్తుతం మనం లీడ్ చేస్తున్న లైఫ్ స్టైల్ కచ్చితంగా మార్చుకోవాలని కామెంట్ చేస్తున్నారు నెటిజన్స్. ఏది ఏమైనా.. కార్పొరేట్ ఉద్యోగులకు అమిత్ మిశ్రా కేస్ ఒక వేకప్ కాల్ అని చెప్పాలి.

## వసంతనవరాత్రి ఉత్సవాలు.. కన్యాపూజ సమయంలో ఆడపిల్లలకు ఇవ్వాల్సిన బహుమతులు ఇవే..!



**హైదరాబాద్ పెన్ పవర్:**చైత్రమాసంలో వసంత నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. అష్టమి.. నవమి ( 8,9 ) రోజుల్లో కన్యాపూజ జరుగుతుంది. అయితే ఈ పూజ సయమంలో అమ్మవారికి ఏఏ వస్తువులు సమర్పించాలో తెలుసుకుందాం. తెలుగువారి కొత్త సంవత్సరం సందర్భంగా వసంతనవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు జరుగుతాయి. ఈఉత్సవాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. అష్టమి.. లేదా .. నవమి రోజున అనగా 8 లేదా 9 వ రోజున కన్యపూజ చేసి ఉత్సవాలను ముగిస్తారు. కన్య పిల్లలను ( ఆడపిల్లలను ) సాక్షాత్తు దుర్గాదేవిగా భావించి.. పూజలు చేసి.. ప్రసాదం తినిపించడం వారికి కొన్ని బహుమతులు కూడా ఇవ్వడం ఆచారంగా ఉండేది. అయితే కొంతమంది తెలిసీ.. తెలియక ఇవ్వకూడని వస్తువులు కూడా ఇస్తారు. వసంత నవరాత్రి ఉత్సవాల్లో కన్యపూజ రోజు అమ్మాయిలకు ఎలాంటి బహమతులు ఇవ్వాలి.. ఎలాంటివి ఇవ్వకూడదో తెలుసుకుందాం. .

ఇవ్వాల్సిన బహుమతులు: నవరాత్రిలో కన్యాపూజ సమయంలో.. మీ ఇంటికి వచ్చే అమ్మాయిలకు కొత్త బట్టలు, ఎర్రటి చునారి, స్వీట్లు, పండ్లు, గాజులు, హెయిర్ క్లిప్‌లు, పెన్సిళ్లు, పెన్నులు, పుస్తకాలు మొదలైన వాటిని బహుమతిగా ఇవ్వాలి. నవరాత్రిఉత్సవాల్లో దేవతా పూజ సమయంలో సాత్వికాన్ని పాటించండి.

ఇవ్వకూడనివి: తోలుతో చేసిన వస్తువులు ఇవ్వకూడదు ( లెదర్? బ్యాగ్స్?, పర్సు, బెల్ట్ .. బూట్లు వంటి తోలుతో చేసిన ఏదైనా ఇవ్వకండి. ).. తోలు వస్తువులు జంతువులు హింసించి తయారు చేస్తారు. నలుపు రంగు వస్తువులను బహుమతిగా ఇవ్వకండి. నలుపు రంగు అశుభాన్ని సూచిస్తుంది. పూజ సమయంలో నల్ల బట్టలు.. నల్ల గాజులు.. నల్ల రంగుతో ఉన్న ఏ వస్తువులు కూడా బహుమతిగా ఇవ్వవద్దు. పదునైన వస్తువులు.. కన్యా పూజ సమయంలో కత్తి, కత్తెర , సూది వంటి పదునైన వస్తువులు ఎప్పుడూ బహుమతిగా ఇవ్వకండి.

ఉపయోగించిన వస్తువులు : కన్యా పూజ సమయంలో పాత వస్తువులు. .. అరిగిపోయిన వస్తువులను ఎప్పుడూ బహుమతిగా ఇవ్వకండి. ఎందుకంటే అది అగౌరవంగా పరిగణించబడుతుంది. ఎల్లప్పుడూ కొత్త వస్తువులను బహుమతులుగా కొని ప్రేమతో, భక్తితో ఇవ్వండి.

## వామనరావు హత్య కేసు.. రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

- సీబీఐతో విచారణ జరిపించాలని గతంలో పిటిషన్
- కేసుకు సంబంధించి పూర్తి పత్రాలను సమర్పించాలని ఆదేశాలు
- వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్న సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ వాయిదా



**హైదరాబాద్ పెన్ పవర్:**నాలుగేళ్ల క్రితం తెలంగాణలో సంచలనం రేపిన వామనరావు దంపతుల హత్య కేసునకు సంబంధించిన వీడియోలతో సహా అన్ని పత్రాలను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2021 ఫిబ్రవరి 27న న్యాయవాది గట్టు వామనరావు, నాగమణి దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసును సీబీఐతో విచారణ జరిపించాలని దాఖలైన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి.

అన్ని పత్రాలను తమ ముందు ఉంచితే వాటిని పరిశీలించి సీబీఐ విచారణపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ధర్మాసనం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో రికార్డులు అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ ఈ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశిస్తే విచారణ చేపట్టడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సీబీఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సీబీఐకి అప్పగించేందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేసింది.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ఇంకెన్నాళ్లు.. స్థానికుల ఆందోళన




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్– నారపల్లి –ఎలివేటెడ్ కారిడార్ త్వరగా పూర్తి చేయాలంటూ స్థానికులు ఆందోళనకు దిగారు. ఉప్పల్ ఏంఆర్ఓ కార్యాలయం వరకు ఫ్లకార్డులతో పట్టుకొని ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు .ఏడేళ్లు పూర్తవుతున్నా.. ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి చేయయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నత్తనడకన సాగుతోన్న పనులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జామ్ తో పాటు, ప్రమాదాల బారిన పడుతున్నామంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఫ్లై ఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు స్థానికులు.

**2018లో ప్రారంభం**

హైదరాబాద్ – వరంగల్ మధ్య 163 హైవేపై ట్రాఫిక్ ని తగ్గించేందుకు 2017లో ఎలివేటెడ్ కారిడార్ ను ప్రతిపాదించింది ప్రభుత్వం.. ఉప్పల్ నుండి మేడిపల్లి మధ్య 6.2 కిలోమీటర్ల మేర 45మీటర్ల పొడవుతో సిక్స్ లైన్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించింది ప్రభుత్వం. హైదరాబాద్ లోని పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ తర్వాత ఇదే పెద్ద ఫ్లైఓవర్. 2018 జూలైలో ప్రారంభమైన ఎలివేటెడ్ కారిడార్ పనులు 2020 జూలై నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది ప్రభుత్వం. రూ.670 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ కారిడార్ పనులు కాంట్రాక్టు సంస్థ తీరు వల్ల జాప్యమవుతూ వస్తున్నాయి. మొదట 25శాతం తక్కువకు టెండర్ దక్కించుకున్న రష్యన్ కంపెనీ.. ఆ తర్వాత చేతులెత్తేసింది. 43శాతం పనులు చేసి ఆపేయడమే కారిడార్ జాప్యానికి ప్రధాన కారణం. కారిడార్ అసంపూర్తిగా నిలిచిపోవటంతో ఆ ప్రాంతంలో ప్రయాణం వాహనదారులకు నరకంగా మారింది.

**జాప్యానికి కారణం నిర్మాణ సంస్థే**

ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో 20 నెలల్లో పూర్తి చేయాలని.. 2026 అక్టోబర్ నాటికి కారిడార్ పూర్తవ్వాలని ఆదేశించింది ప్రభుత్వం. అయితే.. కారిడార్ పనులు ఆలస్యం అవుతున్న క్రమంలో టెండర్ ఒప్పందాన్ని రద్దు చేసి మరో నిర్మాణ సంస్థకు అప్పగించాలని అధికారులు భావించినప్పటికీ...దీని పనులు మరింత ఆలస్యం అవ్వటమే కాకుండా ఖర్చు కూడా భారీగా పెరుగుతుందని.. పాత నిర్మాణ సంస్థనే కొనసాగించారు.

**రూ. 28కోట్ల పెనాల్టీ**

ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వం, నిర్మాణ సంస్థ కారణమని తేల్చింది కేంద్రం.. భూసేకరణ సకాలానికి పూర్తి చేయకపోవడం... స్తంబాలు, ఇతర కట్టడాలు తొలగించటంలో జాప్యం వల్ల కారిడార్ పనులు ముందుకు సాగలేదని గుర్తించిన కేంద్రం భవిష్యత్తులో చేసే ఖర్చులో 10శాతం జరిమానా విధించింది. జరిమానాను రాష్ట్ర ప్రభుత్వం, నిర్మాణ సంస్థ సమానంగా భరించాలని ఆదేశించింది. ఎలివేటెడ్ కారిడార్ అంచనా వ్యయం రూ.425.10 కోట్లు కాగా.. ఇంకా 225.56 కోట్ల పని చేయాల్సి ఉందని లెక్క తేలింది. కానీ, ఆ మొత్తంతో పని పూర్తి కాదని తేల్చిన అధికారులు మరో రూ.60 కోట్లు అదనంగా వెచ్చించాల్సి ఉంటుందని తేల్చారు. అంటే.. ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తవ్వటానికి ఇంకా రూ. 286 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందన్నమాట. పెరిగిన అంచనా వ్యయాన్ని కేంద్రమే భరిస్తుందనిస్పష్టం చేసింది కేంద్ర ఉపరితల రవాణా శాఖ.

# శ్రీరామనవమి రోజున పాటించాల్సిన నియమాలు ఇవే..!



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు సంవత్సరంలో శ్రీరామ నవమి పండుగరోజు హిందువులు ఎదురు చూస్తుంటారు. ఈ ఏడాది (2025) ఏప్రిల్? 6 వ తేదీన శ్రీరామనవమి వచ్చింది. ఆ రోజున శ్రీరాముడిని ప్రత్యేకంగా పూజిస్తారు. మర్యాద రాముడు.. పురుషోత్తమరాముడు.. శ్రీరామచంద్రుడు పుట్టిన రోజు కూడా అదేనని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ రోజున శ్రీరామచంద్రుడిని కొన్ని నియమాలను పాటించి .. పూజించడం వలన జీవితంలో సుఖశాంతులు.. ఆనందం.. ఐశ్వర్యం లభిస్తాయని పండితులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . .

రామాయణం పారాయణం.. సీతారాములకు పూజ: శ్రీరామనవమి రోజున ( ఏప్రిల్?6) రామచరితమానస్?.. రామరక్షా స్తోత్రం.. రామ నామాన్ని పఠించాలి. సీతారామచంద్రులకు . పసుపు.. కుంకుమ.. గంధం.. పుష్పాలు సమర్పించి.. పూజ చేసి..హారతి ఇవ్వడం.. పానకం.. వడపప్పు సమర్పించి.. భజనలు చేస్తే ప్రతికూల శక్తి నశించి.. ఇంట్లో.. ఆనందం .. శాంతి వాతావరణం నెలకొంటుందని పురాణాలు చెబుతున్నాయి.

**అన్నదానం:** శ్రీరాముడు ఇతరులకు సేవ చేయడం.. దానధర్మాల గురించి వివరించాడు. ప్రస్తుతం మనం నిత్యం చేయడం ఎవరికి సాధ్యపడదు కావున .. శ్రీరామనవమి రోజున పేదలకు ఆహారాన్ని పెట్టండి. అందుకే శ్రీరామనవమి ప్రతి పల్లెలో కూడాఅన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. దీనివలన ఐశ్వర్యంతో పాటు శ్రీరాముని ఆశీస్సులు కలుగుతాయని పండితులు చెబుతున్నారు.

**దీపారాధన:** శ్రీరామనవమి రోజున ఆలయంలోకాని..ఇంట్లోకాని తప్పకుండా దీపారాధన చేసి.. శ్రీరాముని కళ్యాణం ఫోటో ను ప్రతిష్టించి పూజ చేయాలి. దీపారాధన కాంతికి ఇంట్లో ప్రతికూల శక్తి తొలగి.. ఆనందం.. శ్రేయస్సు కలుగుతుంది.

**తులసి మొక్కకు పూజ:** తులసి మాత అంటే శ్రీ మహావిష్ణువుకు ఎంతో ఇష్టం... శ్రీరామచంద్రుడిని ... విష్ణువు అవతారంగా భావిస్తారు. శ్రీరామనమవి రోజున తులసి మొక్కకు పసుపు.. కుంకుమ... గంధం సమర్పించి..పూజ చేయాలి. తరువాత నీళు పోసి .. తులసి మాత ( చెట్టు) చుట్టూ ప్రదక్షిణాలు చేయాలి. ఇలా చేస్తే పాపాలు నశించి.. ఐశ్వర్యం కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

**వస్త్రదానం:** శ్రీరామనవమి రోజున పేదలకు దానం చేయాలని పండితులు చెబుతున్నారు. అవసరమైన వారికి బట్టలు .. ఇతర వస్తువులు ... బట్టలు, ఆహార పదార్థాలు, నీరు, పుస్తకాలు దానం చేయండి. ఇలా చేయడం వలన మంచి గుణాలు .. మంచి ఆలోచనలు రావడం.. జీవితంలో అన్ని అనుకూలంగా సాగిపోవడంతో పాటు అదృష్టం కూడా వరిస్తుందని పండితులు అంటున్నారు.

**హనుమంతుడికి ప్రత్యేక పూజలు :** శ్రీరామచంద్రుడికి.. హనుమంతుడు గొప్ప భక్తుడు.. ఆయన శివపరమాత్మ అంశకూడా.. రామ నామము ఎక్కడ ఉంటుందో.. అక్కడ హనుమంతుడు... ఆంజనేయస్వామికి ఎక్కడ పూజలు జరుగుతాయో.. అక్కడ శ్రీరామచంద్రుడు ఉంటారని శాస్త్రాల ద్వారా తెలుస్తుంది. అందుకే... శ్రీరామనవమి రోజున హనుమాన్? చాలీసా ... సుందరాకాండ పారాయణం చేస్తే చాలా మంచిది. జీవితంలో అన్ని రకాల సమస్యలను తొలగించడం.. భూత.. ప్రేత.. పిశాచ.. గాలి.. ధూళి వంటి భయాలనుండి రక్షణ కలుగుతుంది.

**తల్లిదండ్రులు.. గురువుల ఆశీస్సులు:** శ్రీరాముడు ఎప్పుడూ... తల్లి దండ్రులను.. గురువులను పూజించేవాడు.. అందుకే ఎంత కష్టమైనా తండ్రి మాట ప్రకారం అడవుల బాట పట్టాడు. గురువులు చెప్పిన విధంగా నడచుకుంటూ.. అరణ్యంలో గడిపాడు.. ఆయన అడవుల్లో ఉన్నా.. నిత్యం అతని తండ్రి దశరథ మహారాజును.. తల్లి కౌసల్య.. సుమిత్ర.. కైకేయిలను పూజించేవాడు. గురువుల ఆశీర్వాదం తీసుకొని నిత్య కైంకర్యం ప్రారంభించేవాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకు ఆయన జీవితంలో విజయం సాధించాడు. శ్రీరామ నవమి సందేశం: శ్రీరామ నవమి కేవలం ఒక పండుగ కాదు. శ్రీరాముని ఆదర్శాలను మన జీవితాల్లో స్వీకరించడానికి ఒక అవకాశం. ఈ రోజున చేసే పనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పండితులు చెబుతున్నారు.

## జడ్జిలు తమ ఆస్తులు బహిరంగంగా వెల్లడించాలి:

**హైదరాబాద్ పెన్ పవర్:** న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 1న జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# రేవంత్ రెడ్డి పాలన పెయిల్ ఐపోయింది

### మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డి ని క్షమించవు

### ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట పెన్ పవర్:** హైడ్రా తో పేరుతొ విధ్వంసం చేసి పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండువాన కాలం రైతు బందు ఎగొట్టిండు. రుణ మాఫీ సగం చేసి అగం చేసిండురేవంత్ రెడ్డి తిట్టని ఊరు లేదు,

కనివిని ఎరగని రీతిలో గులాబీ జెండా రజతోత్సవ బహిరంగ సభ గులాబీ జెండా పుట్టిందే సిద్దిపేట లో,పల్లె పల్లె నా గులాబీ జెండా పండుగగులాబీ కంచు కోటలో 25 ఏళ్ల వైభవం వెల్లి విరియాలి.వెయ్యి మందితో విద్యార్థి, యువత పాదయాత్ర, 100 ట్రాక్టర్స్ తో ర్యాలీ తో వరంగల్ సభ కు20 వేల మంది తో వరంగల్ కి తరలాలి.పార్టీ ఆవిర్భావ నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్న హరీష్ రావు.సిద్దిపేట నుండి పెద్ద ఎత్తున వరంగల్ సభ తరలి సిద్దిపేట కీర్తి చాటాలిసిద్దిపేట లో పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక కార్యక్రమ సమావేశం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుసిద్దిపేటకు 25 ఏళ్ల కీర్తి ఉందని గులాబీ జెండా పుట్టిన గడ్డ సిద్దిపేట అని రేవంత్ రెడ్డి పాలన పై పసి పిల్ల నుండి పండు ముసలి దాక చివరికి మూగ జీవాలు కూడ క్షమించని పరిస్థితి లో పాలన ఉందని పాలన పెయిల్ అయిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఈ నెల 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకుల తో సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.సిద్దిపేట కు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉందని పార్టీ పెట్టి లక్ష్యం సాదించి అలక్ష్యం తో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శం గా నిల్పిన పార్టీ బిఆర్ ఎస్ పార్టీ బిఆర్ ఎస్ జెండా నాడు 2001 లో సిద్దిపేట కొనాయ్ పల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని గులాబీ జెండా ఎగరేసిండు కెసిఆర్ అన్నారు. సిద్దిపేట కు అంత కీర్తి ఉందని చెప్పారు సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు ఎక్కడ సభ అయినా ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేసినారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాగ సముద్రాల మోడల్ స్కూల్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్ పెన్ పవర్:**నాగ సముద్రాల మోడల్ స్కూల్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. స్కూల్ లో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, గాంధీ జ్ఞాన్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో, ఎమ్మార్వో , ఎంపిడిఓ, ఎంఈవో తదితర అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో బతకాలంటే మూడు అంశాల పై పట్టు ఉండాలి. స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి. రైటింగ్ స్కిల్స్ ఉండాలి. డ్రాఫ్ట్ బాగా రాయగలగాలి. సమస్య వచ్చినప్పుడు ఎలా ఉండాలి అని సమయస్ఫూర్తి కలిగి ఉండాలి. అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కని వాటిని నిజం చేసుకోండి. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజాస్వామికంగా అహింసా పద్ధతిలో ఉద్యమాన్ని నడిపిన బాపూజీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని అన్నారు.



విగ్రహాల నుండి మనం స్ఫూర్తి పొందాలి అది మనం సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడుతుంది. దానిని భవిష్యత్ జీవితానికి లక్ష్యాన్ని నిర్దేశించుకోని ముందుకు పోవాలి. గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేస్తున్నాం. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 32 మండలాలకు 29 మోడల్ స్కూల్స్ తెచ్చిన.మోడల్ స్కూల్ లో సమస్యలు అన్ని పూర్తి చేస్తాం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తాం. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురండి లేదంటే మా దృష్టికి తీసుకురండి. మీ తల్లిదండ్రులు కష్టపడుతున్నారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా కష్టపడి చదువుకోండి చరిత్ర తెలుసుకోండని అన్నారు.

# తెల్ల రేషన్ కార్డు తో దరఖాస్తు చేసుకోవచ్చు

**హైదరాబాద్ పెన్ పవర్:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, వర్గాల వారికి రూ.లక్ష నుంచి రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయంను ప్రభుత్వం అందించనుంది.

రాయితీలు, బ్యాంకు రుణాల ద్వారా సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. దీంతో ఈ పథకానికి భారీ దరఖాస్తులు వస్తున్నాయి. రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 1వ తేదీ వరకు తొలుత ప్రభుత్వం అవకాశం కల్పించింది.

అయితే, ఈ గడువును ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించింది. ఈ పథకం కింద ఏప్రిల్ 3వ తేదీ వరకు 7లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సర్వర్ బిజీగా మారడంతో ధ్రువ పత్రాల జారీ




చాలా నెమ్మదిగా కొనసాగుతుంది. ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తుదారులు ఇబ్బందులు తలెత్తుతున్న సందర్భంలో స్పందించిన ప్రభుత్వం.

తెల్లరేషన్ కార్డుతో దరఖా స్తులు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. రాజీవ్ యువ వికాసం పథకంపై బీసీ కా ర్పొరేషన్ ఎండీ మల్లయ్య భట్టు మాట్లాడుతూ కీలక విషయాన్ని చెప్పారు. రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్నవారు ఈ పథకానికి అప్లికేషన్ కోసం ఇన్ కమ్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు.

రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేని వారు మీ సేవా నుంచి తీసుకున్న ఇన్ కమ్ సర్టిఫికేట్ అప్లికేషన్ నెంబర్ ను అందించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే 2016 తరువాత మీ సేవా కేంద్రాల ద్వారా జారీ అయిన కుల ధ్రువీకరణ పత్రం ఉంటే చాలని, కొత్త సర్టిఫికేట్ కోసం మళ్లీ అప్లయ్ చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొ న్నారు. అర్హులైన దరఖాస్తులు నింపి మండల మున్సిపల్ కార్యాలయాల్లో ఇవ్వాలని సూచించారు.

# మహిళా హత్య కేసులో పురోగతి సాధించిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైన విషయం అందరికీ తెలిసిందే.కాగా ఆ మహిళ ఒంటిపై కాల్చిన గాయాలు ఉండడం అత్యాచారం చేసి హత్య చేసి పడేసిపోయి ఉంటారని గ్రామస్తుల అనుమానంతో అ మహిళా ఎవరు అనేది తెలియలేకపోయింది దీంతో పోలీసులు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తాండూర్ డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాగా పరిశీలించిన తర్వాత మృతదేహం పై యశోద అనే పేరు ఉండడంతో దానిని

ఆసరాగా చేసుకొని పోలీస్ సిబ్బంది మహిళా గుర్తింపు కోసం రెండు రోజులపాటు మహిళా ఎవరు అనేది సోషల్ మీడియా లో విస్తృత ప్రచారం చేశారు. దీంతో ఆ మహిళ వికారాబాద్ జిల్లా బొమ్మిరాస్పేట్ మండల్ చౌదర్పల్లి గ్రామానికి చెందిన యశోద గా గుర్తించారు. యశోద పెద్ద కుమారుడు ఈ విషయాన్ని నిర్ధారించినట్టు పోలీసులు తెలిపారు. యశోదకు గత 14 సంవత్సరాల క్రితం భర్త చనిపోయాడు ఇద్దరు కొడుకులు ఉన్నారు. అయితే ఆ ఇద్దరులో ఒక కొడుకు ఇంటి వద్ద కూలీ పని చేస్తుంటాడు యశోద మాత్రం కూలి పని కోసం పరిగి నిత్యం వెళుతుండేది ఈ క్రమంలో ఆమె గత రంజాన్ ముందు రోజు కూలి పని కోసం వెళ్లిందని కొడుకు పేర్కొన్నట్లుగా పోలీసులు తెలిపారు దీనిపై పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలుస్తుంది

# 6 యేండ్ల లోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి

**శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు.

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేసే ఈ క్యాంపును నూరు శాతం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, సేవల గురించి శుక్రవారం సభలో తెలియజేస్తామని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఈ సభలో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. శుక్రవారం సభ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని అన్నారు.

అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

# రీయన్స్ బిల్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**

కమలాపురం రేయాన్స్ బిల్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు, తదితర బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు సంఘీభావంగా మిల్,హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు న్యూ అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నాచేసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య ఏ ఐ ఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం హాజరై మాట్లాడారు. 1979 లో స్థాపించబడిన బిల్ట్ రేయన్స్ పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించిందని, బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసిందన్నారు. దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందని, ఈ రోజు కార్మికులు చెట్టుకొకరు పుట్టకొకరుగా చెల్లాచెదరైనారని అన్నారు. యాజమాన్యం పరిశ్రమ మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినని, చివరకు లేబర్ కోర్టు ను కార్మికులు ఆశ్రయించగా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చిన లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారని విమర్శించాడు. ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బిల్ట్ పరిశ్రమను తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు పలికారని, అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా



వ్యవహరిస్తూ, కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే అదనుగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేతులు దులుపుకుందన్నారు. కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారని, మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రేయన్స్ బిల్ట్ పరిశ్రమ ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు. కార్మిక వర్గం కూడా తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులను కోరారు. 1972 గ్రాటివిటీ చెల్లింపు చట్టం ప్రకారం 2014 నాటికి నమోదయి ఉన్న కార్మికులందరికీ గ్రాటివిటీ చెల్లింపులు జరపాలి, బిల్ట్ మూత అక్రమం, చట్టవిరుద్ధం కనుక ఎన్సీఎల్టీ తీర్పు ప్రకారం బిల్ట్ కంపెనీ నుండి 70 కోట్ల రూపాయలకు పైగా కార్మికులకు చెల్లించాలి, కంపెనీ ఆస్తులు రఘునాథపల్లి దగ్గర ఉన్న భూమి తో సహా అన్నింటిని కార్మికుల జీతభత్యాలు పరిహారాలను చెల్లించటానికి గాను బహిరంగ అమ్మకాలకు పెట్టాలి, హైకోర్టులో కార్మికులు వేసిన పిటిషన్ ఉపసంహరణ మోసపూరితమైనది. అక్రమమైనదని, చట్టవిరుద్ధమైనది. చెల్లదు కార్మిక శాఖ పిటిషన్ను రివైవ్ చేయాలి, కార్మికులతో సంబంధం లేకుండా చట్టవిరుద్ధంగా 12 మంది కార్మిక సంఘ జేఏసీ నాయకులు ఎవరెవరితోనో కుదుర్చుకున్న లావాదేవీలను బయటపెట్టాలి, తనకు సంబంధం లేని తన పరిధిలో లేని (మహబూబాబాద్ ఏసిఎల్ పరిధిలోని) బిల్ట్ కార్మికుల డిమాండ్లపై అక్రమ, అనామత్తు ఒప్పందం కుదిర్చిన జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీతను ఉద్యోగం నుండి తొలగించి క్రిమినల్ చట్ట ప్రకారం విచారణ జరిపించాలి,

ఈ కార్యక్రమంలో, కార్మిక సంఘం జిల్లా పట్టణ నాయకులు మంద మల్లయ్య, మేరుగు జనార్ధన్, బొల్లిన రమేష్, ఎద్దు రాములు, బాబు, రమేష్ ,గౌరయ్య ఐలయ్య సదనందం, నరసింగం ,మధు, నగేష్, చంద్రయ్య అర్జున్, సారయ్య, మహేష్,రవి,వెంకన్న,రణధీర్, రఘుపతి,కృష్ణ,యాకయ్య, శ్రీకాంత్,మురళి,ప్రశాంత్ జబ్రి,రాజు,యాదగిరి,జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఎన్నాళ్ళు ఈ తిప్పలు..

**అఖిలపక్షం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ**

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రారంభించి ఏడు సంవత్సరాలైనా ఎలివేటెడ్ కారిడార్ పనులు... నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ తిప్పలు ఎన్నాళ్లని అఖిలపక్షం అధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ కి రావాలంటేనే ట్రాఫిక్ తో..జనం భయపడిపోతున్నారు. ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసారు.

## పట్టా వున్నా హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**

పట్టా కలిగిన మా భూములలో కనీస సమాచారం లేకుండా ఉదయం 7గంటల ప్రాంతంలో వచ్చి ప్రహరీ గోడను కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులంటూ మండిపడుతున్నారు సూరారం గ్రామానికి చెందిన కొందరు స్థానికులు.

సర్వే నం.16/28 లోని ప్రైవేట్ భూమిని,ప్రభుత్వ భూమి అంటూ 2009లో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చి వేశారు రెవెన్యూ అధికారులు అంటూ ఆరోపించారు. వారాల రాజేశ్వర్ రావ్ అనే పేరుపై ఉన్న భూమిని... ప్రభుత్వ భూమి గా చూపిస్తూ అందులో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేశారనీ,కనీస సమాచారం లేకుండా మా ప్రహరీ ఎందుకు కూలుస్తున్నారని అడిగితే పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా హైడ్రా,రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని,న్యాయస్థానం కు వెళ్తామన్నారు సదరు భూమి యజమానులు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఆయన మీడియాకు ఇచ్చిన ప్రకటనలో మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173 లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4 ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్టు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4), 329(3) ఓ సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు.

## గ్రూప్ 1 టాపర్ కన్నం హరిని అభినందించిన ఉపాధ్యాయులు

**కరీంనగర్ పెన్ పవర్:** గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు వరకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిని విద్యానగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు , పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి...

**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్:**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలపై ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే రజతోత్సవ వేడుకలకు భూపాలపల్లి నియోజకవర్గం నుండి దాదాపు 20 నుండి 30 వేల మంది కార్యకర్తలు పాల్గొనేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

ప్రతి ఒక్కరూ మీకు ఏర్పాటు చేసిన వాహనాలలో సభా స్థలికి 30 నిమిషాల ముందే చేరుకునేలా చూడాలని, ఇది ఎండాకాలం కాబట్టి ప్రతి వాహనంలో వాటర్ మరియు ఆహార పదార్థాలు (పులిహోర వంటి) ఏర్పాటు చేసుకోవాలని.. కార్యకర్త ఇంటి దగ్గర నుండి బయల్దేరి సభకు మళ్ళీ తిరిగి ఇంటికి చేరుకునే వరకు మనమే బాధ్యత తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు. ఏప్రిల్ 27వ తేదీన ఉదయమే ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ చేసి సభకు బయలుదేరాలన్నారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్,వార్డు అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘ నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని గుర్తించాలి.. పార్టీ లు ముఖ్యం కాదు

**మెదక్: పెన్ పవర్:**మెదక్ జిల్లా నర్సాపూర్ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంత్రి పంపిణి చేసారు.

మంత్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మన ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యం. 7 లక్షల మందికి లబ్ది చేకూరేలా సన్న బియ్యం పంపిణి. సింగూర్ కాలువ కోసం ఐక్యం గా దీక్షలు చేశాం. వ్యక్తిని గుర్తించాలి.. పార్టీ లు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి 35 కిలోమీటర్ల దూరం లో ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 75 ట్రామా కేర్ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నాం. నర్సాపూర్ లో సీటి స్కాన్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. రాజకీయాల్లో ఉన్నప్పుడు గుణం ముఖ్యం. మన ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యమని అన్నారు.

ఎమ్మెల్యే సునితా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఆరు నెలలుగా వెయిట్ చేస్తున్నాం. చెక్కుల పంపిణి కార్యక్రమం మాకు అప్పగిస్తే బాగుంటుంది. తులం, బంగారం హామీ ని నిలబెట్టుకోవాలి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నర్సాపూర్ లో ఏర్పాటు చేయాలి. మసాయి పేట, గోమారం లో పీహెచ్ సి లను వెంటనే ప్రారంభం చేయాలి. కౌడిపల్లి లో ఆస్పత్రి ఏర్పాటు చేయాలి. కౌడిపల్లి లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి. నర్సాపూర్ - కొణ్యాలా- చౌటకూరు లింక్ రోడ్ పూర్తి చేయాలి. అధికారులు ఏకపక్షం గా వ్యవహరించడం సరికాదు. సన్న బియ్యం కార్యక్రమం ఎమ్మెల్యే హోదాలో నేను వెళ్తే ఆ కార్యక్రమం రద్దు చేశారని అన్నారు.

# కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ని కలిసిన ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, పెన్ పవర్:**:కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్ ని శుక్రవారం న్యూఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ. ధర్మపురి అరవింద్ తో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు.



జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం త్వరతగతిన నలువైపులా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తుందని జగిత్యాల పట్టణానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకంగా ఉందని,మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం కూడా ఉందని 400 కోట్ల అంచనా తో డిపిఆర్(డీపీఆర్) తయారు చేయడం జరిగిందని వివరించారు.యూఐడీఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ మేరకు పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

# వారాహి సిల్క్ ను ప్రారంభించిన బాలయ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వస్త్రాలను ఏర్పాటు చేయడం వాటిని కొనుగోలుదారులకు అందుబాటు ధరల్లో ఉంచడం అభినందనీయమని శాసనసభ్యుడు ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ ఏచూరి డాక్టర్ స్పందన ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వారాహి సిల్క్స్ ను బాలకృష్ణ ఈరోజు హీరోయిన్ మీనాక్షి చౌదరితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఉగాది కవితను వినిపించారు ఉగాది పచ్చడిలాగే జీవితం కూడా షడ్రుచుల సమ్మేళనమని ఎలాంటి పరిస్థితులనైన ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. బాలకృష్ణను చూసేందుకు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. షోరూమ్ ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఇది మాకు రెండో షో రూమ్ అని గత ఏడాది ఏర్పాటు చేసిన షోరూమ్ కు మంచి స్పందన లభించింది అన్నారు హీరో బాలకృష్ణ తమ షోరూమ్ ప్రారంభానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో అప్రమత్తమైన ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:** కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో ప్రభుత్వం అప్రమత్తమైంది హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ,అటవీ, హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది.

భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం.

కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. నేటి నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు.

కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది.